# వార్తలు @
ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ
LV Prasad Eye Institute
నవంబర్ 2021


## వార్తలు




ఎల్వీపిఇఐ 35వ స్థాపనా దినోత్సవ సందర్భంలో, మా రోగులకు మరియు సమాజాలకు మరింత మెరుగుగా సేవచేయడానికి సహాయపడగల ఆలోచనలపై మేధోమథనానికై ఒక భావనా వర్క్‌షాపు నిర్వహించబడింది. శిక్షణాపరంగా వైద్యులు, భారతీయ పరిపాలనా సేవలలో పూర్వ అధికారి, మరియు లోక్‌సత్తా పార్టీ స్థాపకులు డా జయప్రకాశ్ నారాయణ్ ప్రస్తుత ఆరోగ్య సంరక్షణ స్థితి, మెరుగుపరచడానికి మరియు ఒక సానుకూల మార్పు తీసుకురావడానికి మనవద్ద అందుబాటులో ఉన్న సంభావ్యతలు మరియు అవకాశాల సమృద్ధిపై అద్భుతమైన ఉపన్యాసాన్ని వెలువరించారు. ప్రొఫెసర్ క్రొత్తపల్లి రవీంద్రనాథ్ ఎల్వీపిఇఐ రిసెర్చ్ ఎక్సలెన్స్ పురస్కారం (ప్రొఫెసర్ క్రొత్తపల్లి రవీంద్రనాథ్ అందించిన మద్దతు సౌజన్యంతో) స్థాపన మరొక ముఖ్య అంశం. పురస్కార గ్రహీతల జాబితా పురస్కారాలు మరియు గౌరవాలు' విభాగంలో ఇవ్వబడింది



సహకార పరిశోధన, శిక్షణ మరియు జ్ఞానాన్ని పంచుకోవడాన్ని ప్రోత్సహించడానికి జెనోమ్ ఫౌండేషన్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ అధ్యక్షులు డా సి రంగరాజన్ మరియు ఎల్వీపిఇఐ హైదరాబాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీల అధ్యక్షులు డా గుళ్ళపల్లి ఎన్ రావుల మధ్య ఒక ఒప్పందంపై సంతకాలు చేయబడ్డాయి. జన్యుపర కంటి రుగ్మతల చికిత్సకు జన్యుపర జోక్యతలపై కేంద్రీకరణ ఉంటుంది. మరింత చదవండి.




భుబనేశ్వర్‌లోని ఎల్వీపిఇఐ మిథు తుల్సి ఛత్రాయ్ ప్రాంగణంలోని దృష్టి దాన్ నేత్రనిధి 2021 అక్టోబర్‌లో 10,000 కార్నియా సేకరణ మార్కును దాటి ఒక గణనీయమైన మైలురాయిని అధిగమించింది. 2002 మార్చిలో సేవలను ప్రారంభించిన దృష్టి దాన్ నేత్ర నిధి 2007 జూలైలో ఎల్వీపిఇఐ నేత్రనిధి వ్యవస్థలో ఒక భాగమయింది.




అక్టోబర్ 14వ తేదీన పాటించిన ప్రపంచ దృష్టి దినోత్సవ ఇతివృత్తం 'మీ కళ్ళను ప్రేమించండి'. వ్యవస్థ అంతటా ఎల్వీపిఇఐ బృందం అనేక కంటి పరీక్ష మరియు కంటి సంరక్షణ అవగాహనా కార్యక్రమాలను నిర్వహించింది. 'అందరం కలిసి మన కళ్ళను మరియు మంచి కంటి ఆరోగ్యాన్ని కాపాడుకుందాం' అంశంపై ఎల్వీపిఇఐలో సామాజిక ఆరోగ్య వ్యవస్థ డైరెక్టర్ మరియు ఐఏపిబి సౌత్ ఈస్ట్ ఏషియా ప్రాంత అధ్యక్షులు డా రోహిత్ ఖన్నా నుంచి విడియో సందేశాన్ని వినండి.



దృష్టి వైకల్యం ఉన్నవారికి ఒక వృత్తి సంబంధిత విభాగాన్ని ఎల్వీపిఇఐ విజయవాడ మరియు విశాఖపట్టణం ప్రాంగణాలలో స్థాపించారు; సౌజన్యం – శ్రీ అగడి నాగ సాయి రోహిత్ స్మృతిలో శ్రీమతి అగడి ప్రతిభ మరియు శ్రీ అగడి కృష్ణ. ఈ వృత్తి సంబంధిత విభాగం ఎల్వీపిఇఐ ఇన్‌స్టిట్యూట్ ఫర్ విజన్ రీహాబిలిటేషన్ ప్రారంభించిన జీవనోపాధి నైపుణ్య అభివృద్ధి కార్యక్రమంలో భాగం.



ఎల్వీపిఇఐ ఆతిథ్యమిచ్చిన ఆర్వో ఇండియా – ఇండియన్ ఐ రిసెర్చ్ గ్రూప్ వర్చువల్ 27వ వార్షిక సమావేశంలో దేశవిదేశాలనుంచి 450కు పైగా ప్రతినిధులు పాల్గొన్నారు. ఇది నిజంగా ఒక విద్యా సంబంధిత ఉత్సవం. భారతదేశంలోని 5 పెద్ద కంటి పరిశోధనా సంస్థలనుంచి పరిశోధన నవీకరణలతో సమావేశం ముగిసింది.



స్టాండర్డ్ ఛార్టర్డ్–ఎల్వీపిఇఐ అకాడమీ ఫర్ ఐ కేర్ ఎడ్యుకేషన్ నిర్వహించిన 13 వెబినార్లవలన 987 కు పైగా ట్రెయినీలు ప్రయోజనం పొందారు. చాలా మంచి ఆదరణ పొందిన పెద్ద వెబినార్లలో కొన్ని – బగ్ బస్టర్స్: కార్నియల్ ఇన్‌ఫెక్షన్ వర్క్‌షాప్ (హైబ్రిడ్); ఇండియన్ కాంటాక్ట్‌లెన్స్ ప్రోగ్రాం మరియు బర్డ్: బెస్ట్ ఆఫ్ ఇన్హెరిటెడ్ రెటినల్ డిజీజెస్.

## జీవితాలను కాపాడటానికి రక్తదానం – ఒక చిన్న దయార్ద్ర చర్య

"మీకు ఒక చిన్న బాబు వివేక్ కథ చెప్తాను. బాబు స్నానం చేస్తున్నప్పుడు ప్రమాదవశాత్తూ అతని తలకు పంపు కొట్టుకుంది. వెంటనే అతని తల, కళ్ళు వాచిపోయాయి, కళ్ళు ఎంత బయటికి పొడుచుకుని వచ్చాయంటే, అతను కళ్ళు సరిగ్గా మూసుకోలేకపోయాడు.

అతన్ని మహారాష్ట్రలో ఒక ఆసుపత్రిలో నెలరోజులకు పైగా చేర్చి, హెమటోమా డ్రైనేజీ, మరియు చాలా రక్త మరియు రక్త ఉత్పాదనల మార్పిడులతో చికిత్స చేసారు. అతని ప్రాణాన్ని కాపాడగలిగారు, రక్తస్రావం ఆపగలిగారు, కానీ అతని రోగనిర్ధారణ నిగూఢంగానే ఉండిపోయింది.

అతని కంటిలో వాపు క్రమంగా తగ్గింది, కానీ కార్నియా సంబంధిత అంధత్వానికి దారితీసింది. దానికోసం అతని తల్లిదండ్రులు అతనిని ఎల్వీపిఇఐకి తీసుకువచ్చారు. జనరల్ అనెస్థీషియా ఇచ్చి పెనెట్రేటింగ్ కెరటోప్లాస్టీ (కార్నియా మార్పిడి) చేయడంద్వారా అతని చూపును పునరుద్ధరించవచ్చని మా కార్నియా నిపుణుడు నిర్ణయించారు.

కానీ సమస్య ఇది – ఈ బాబుకున్న రక్తస్రావ సమస్య ఏమిటి? ఇంత చిన్న గాయం అంత రక్తస్రావానికి ఎలాగ కారణమయింది? అతనికి పరీక్షలు చేసినప్పుడు, అతనికి 'కాంజినీటల్ హైపోఫైబ్రినోజెనీమియా' అనే ఒక అరుదైన జన్యుపర రుగ్మత ఉన్నదని కనుగొన్నారు. ఇందులో రక్తం గడ్డకట్టడానికి అవసరమైన ఒక ప్రోటీన్, ఫైబ్రినోజెన్ ఉండదు.

మేము అతనికి శస్త్రచికిత్స చేయాలనుకుంటే, మాకు రెండు ఎంపికలున్నాయి: అతనికి గాఢమైన ఫైబ్రినోజెన్ ఇవ్వడం, కానీ దీని ఖర్చును బాబు తల్లిదండ్రులు భరించలేరు. లేదా మేము అతనికి రక్తం గడ్డకట్టించే కారకాలున్న, ఏదైనా పెరిఆపరేటివ్ రక్తస్రావాన్ని నివారించగల, రక్తంలో భాగమయిన క్రయోప్రెసిపిటేట్ ఇవ్వవచ్చు. ఈ శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించడానికి మాకు ఒకటి లేదా రెండు కాదు, 56 యూనిట్ల క్రయోప్రెసిపిటేట్ అవసరం అవుతుంది. మేము ఆత్మవిశ్వాసంతో రెండవ ఎంపికను ఎంచుకున్నాము. ఈ ఆత్మవిశ్వాసం మాకు మా ఎల్వీపిఇఐ ఉద్యోగులందరూ ఇచ్చారు. మా రక్తదాతలు గతంలో ఉదారంగా మరియు క్రమబద్ధంగా ఎప్పుడూ రక్తదానం చేసారు. వారి దాతృత్వం వల్ల ఏర్పడిన సద్భావన కారణంగా, శస్త్రచికిత్సకు అవసరమైన పెద్దమొత్తంలో క్రయోప్రెసిపిటేట్ సేకరించడంలో రక్తనిధి మాకు సహాయపడింది. 1/10/21 తేదీన వివేక్ శస్త్రచికిత్స విజయవంతంగా చేయబడింది. అతని చూపు పునరుద్ధరించబడింది."

**డా అర్చనా భార్గవ**
అధిపతి – ఇంటర్నల్ మెడిసిన్, ఎల్వీపిఇఐ

రెటినోబ్లాస్టోమా (కంటి కాన్సర్) ఉన్న పిల్లలు మరియు శస్త్రచికిత్సకై పెద్ద మొత్తంలో రక్త యూనిట్ల అవసరమున్న వివేక్ వంటి పిల్లలకు మద్ధతుగా ఎల్వీపిఇఐ ప్రతి సంవత్సరం తమ ప్రాంగణాలన్నింటిలో ఒక రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తుంది. ఇటీవలికాలంలో ఎన్ టి ఆర్ ట్రస్ట్ నేత్రనిధి సహకారంతో హైదరాబాద్ ప్రాంగణంలో డా అర్చనా భార్గవ మరియు చైతన్య నెల్లురి ఆధ్వర్యంలో అక్టోబర్ 23వ తేదీన నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఉద్యోగులు దానంచేసిన 189 యూనిట్ల రక్తాన్ని సేకరించారు.

## పురస్కారాలు మరియు గౌరవాలు

- **డా మిలింద్ నాయక్:** ఆక్యులోప్లాస్టిక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఒపిఎఐ) ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు.
- **డా లలిత్ కిషోర్ అహిర్వర్ (ఎల్వీపిఇఐలో పీహెచ్‌డి విద్యార్థి):** డా సావిత్రి శర్మ అత్యుత్తమ ఫ్రీ పేపర్ పురస్కారాన్ని (డా సావిత్రి శర్మ కృషికి గుర్తింపుగా బగ్ బస్టర్స్ – కార్నియల్ వర్క్ షాప్ సందర్భంలో స్థాపించబడినది) అందుకున్నారు.

**2వ ఐవిఐ అంతర్జాతీయ ఆప్టోమెట్రీ సమావేశం** – మారుతున్న ప్రపంచంలో కంటి ఆరోగ్యం సందర్భంలో అత్యుత్తమ పేపర్ ప్రెజెంటేషన్ పురస్కారాలు పొందినవారు:

- **ప్రీతి రూపాదేవి:** శ్రేణి – ఆప్టిక్స్
- **రోహిత్ ధకల్:** శ్రేణి – మయోపియా నిర్వహణ
- **హరిణి ఇందుశేఖర్:** శ్రేణి – సామాజిక ఆరోగ్యం
- **భాగ్యలక్ష్మి మారెళ్ళ:** శ్రేణి – విజువల్ ఫంక్షన్స్

**27వ వార్షిక ఆర్వో ఇండియా – ఇండియన్ ఐ రిసెర్చ్ గ్రూప్‌లో:**

- **ప్రేరణ కులశ్రేష్ఠ, లలిత్ కిషోర్ అహిర్వర్, రాహుల్ నేగి:** అత్యుత్తమ పేపర్ సెషన్ పురస్కార గ్రహీతలు
- **దివ్య పిడిశెట్టి, జరీన్ మోడివాలా, రోహిత్ ధకల్:** అత్యుత్తమ పోస్టర్ సెషన్ పురస్కార గ్రహీతలు
- **మరియా బషిర్ డాక్టర్, సారంగ్ హన్స్‌రాజ్, అభిషేక్ ఉపాధ్యాయ్:** క్విజ్ విజేతలు (మొదటి బహుమతి)
- **సుష్మ విశ్వకర్మ, సమీర్ బేరా, నేహా శర్మ:** క్విజ్ విజేతలు (మూడవ బహుమతి)

**ప్రొఫెసర్ క్రొత్తపల్లి రవీంద్రనాథ్ ఎల్వీపిఇఐ రిసెర్చ్ ఎక్సెలెన్స్ పురస్కారం పొందినవారు:**

- **ప్రతిమ విశ్వకర్మ** – చీఫ్ క్లినికల్ రిసెర్చ్ ఫెల్లో
- **సుష్మ విశ్వకర్మ** – చీఫ్ బేసిక్ సైన్స్ రిసెర్చ్ ఫెల్లో


**లేడీ టాటా జూనియర్ రిసెర్చ్ ఫెల్లోషిప్ 2021 పొందినవారు:**

- **సత్యశ్రీ గగన్** (పీహెచ్‌డి మెంటర్ – జోవిత జోసెఫ్)
- **జాక్విలిన్ అకెపోగు** (పీహెచ్‌డి మెంటర్ – డా చరణ్య రామచంద్రన్)

**ఇండియన్ న్యూరో ఆఫ్థల్మలాజికల్ సొసైటీ (ఐఎన్ఓఎస్) 2021 లో:**

- **డా మంజుశ్రీ భాతే:** పోస్టర్ పోడియం – మొదటి బహుమతి
- **డా సోనాలిక గోగియా (ఫెల్లో):** ఫ్రీ పేపర్ – మూడవ బహుమతి
- **డా దేబస్మిత మాఝి:** అత్యుత్తమ కేస్ ప్రెజెంటేషన్ – మొదటి బహుమతి
- **డా రోహన్ నలవడే:** పోస్టర్ పోడియం – మూడవ బహుమతి
- **డా దివ్య నటరాజన్:** అత్యుత్తమ కేస్ ప్రెజెంటేషన్ – రెండవ బహుమతి

## కృతజ్ఞతా సందేశం




తన పాఠశాలలో కృతజ్ఞతా దినోత్సవ వేడుకలలో భాగంగా, చిన్నారి ఆయుష్ ఒక విడియో ప్రెజెంటేషన్ చేయవలసి వచ్చింది. తన విడియో సందేశంలో అతను డా శిరీషా సెంథిల్‌కు ధన్యవాదాలు తెలిపాడు. అతని మాటల్లో: "హల్లో డా శిరీషా. ఈ ప్రపంచ కృతజ్ఞతా దినోత్సవాన మా అమ్మ గ్లకోమా పోరాటంలో సహాయపడినందుకు నా కృతజ్ఞతను తెలియజేయదలచుకున్నాను. మా అమ్మకు సహాయం చేయడానికి మీరు చాలా సమయం వెచ్చించారని నాకు తెలుసు. అందుకే మీకు నేను కృతజ్ఞతా దినోత్సవ శుభాకాంక్షలు అందజేస్తున్నాను". ఎంత చక్కటి భావం, ఎంత చక్కటి సందేశం – ఇవే మాకు నిజమైన ఆశీర్వాదాలు.

**మా దాతలందరికీ ధన్యవాదాలు.**
ఈ నెల తమ మద్దతును అందించిన దాతల జాబితా చూడటానికి
ఇక్కడ క్లిక్ చెయ్యండి.

**విరాళం ఇవ్వండి – ఇక్కడ క్లిక్ చెయ్యండి**
చూపును రక్షించండి, పన్ను ఆదా చెయ్యండి
దృష్టిని అంతంచేసే కంటి సమస్యల రంగంలో పరిశోధనకు మద్దతునివ్వండి. ఎల్వీపిఇఐ హైదరాబాద్ ఐ రిసర్చ్ ఫౌండేషన్‌కు ఇచ్చిన విరాళాలకు 100% పన్ను రాయితీ పొందండి.